# కర్నూలు | నంద్యాల వార్త

19 మే, 2024 ఆదివారం పేజీలు 4


# చిరుతపులి దాడిలో పెంపుడు కుక్క మృతి







**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామములో చిరుత పులి సంచారంతో కాలనీ వాసులు ఆదోళన చెందుతున్నారు.స్థానిక వెస్ట్రన్ కాలనీ సమీపంలో శుక్రవారం ఆర్ధరాత్రి చిరుతపులి మల్లికార్జున అనే వ్యక్తి ఇంట్లో గోడ దూకి కట్టేసి ఉంచిన పెంపుడు కుక్కపై దాడి చేసి చంపివేసింది.చిరుతపులి ఆర్ధరాత్రి సమయంలో గోడ దూకిన అలికిడి విన్నట్లు ఇంటి యజమాని అటవీశాఖ అదికారులకు తెలిపారు.జరిగిన సంఘటనపై సంఘటన స్థలికి సుండిపెంట అటవిశాఖ పారెస్ట్ బీట్ అఫీసర్ ఠాగుర్ సిబ్బందితో కలసి పరిశీలించారు.అక్కడ చిరుత సంచారం జరిగినట్లు గుర్తుల ద్వారా నిర్ధారించుకున్నారు.కుక్కపై చిరుతపులి దాడి చేసి చంపినట్లు నిర్ధారించారు.చిరుత సంచారంపై స్థానికులు భయోంధోలన చెందాల్సిన అవసరం లేదని అప్రమత ్తంగా ఉండి సమాచారం వెంటనే తెలియపరచలన్నారు.

---

### ఎన్నికల కమిషన్ గైడెన్స్ప్రకారం కౌంటింగ్ విధులను

# బాధ్యతతో నిర్వహించాలి

- వారంరోజుల్లోపు కౌంటింగ్ రూమ్‌లలో టెబుల్స్ ఏర్పాట్లు పూర్తికావాలి
- జిల్లా కలెక్టరు,జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన



2లో

**కర్నూలు, మే 18, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ గైడెన్స్ ప్రకారం కౌంటింగ్ విధులను బాధ్యతతో నిర్వహించాలని జిల్లా కలెక్టరు/ జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణపై రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు కౌటింగ్‌నిర్వహన విధులను కేటాయించిన జిల్లా అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా విజయవంతంగా నిర్వహించారని ఎన్నికల విధులు నిర్వహించిన సిబ్బందికి కలెక్టరు శుభాకాంక్షలు తెలిపారు. అదే నిబద్ధతతో జూన్ 4న జరగనున్న కౌంటింగ్ విధులను కూడ మరింత బాధ్యతతో నిర్వరి ్తంచాలని కలెక్టరు అధికారులకు సూచించారు. ఎన్నికల కమిషన్ గైడెన్స్ ప్రకారం కౌంటింగ్ రోజున ఏర్పాట్లు ఏ విధంగా చేయాలనే అంశాలు రిటర్నింగ్ అధికారుల వద్ద ఉన్న హ్యాండ్ బుక్‌లోని కౌంటింగ్ చాప్టర్‌లో ఉన్నాయని చాప్టర్‌ను ఆర్వోలు, ఏఆర్వోలు కనీసం పదిసార్లు చదివి అర్థం చేసుకోవాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను కలెక్టరు అదేశించారు. జూన్ 4 కౌంటింగ్ రోజున ఈవిఎం, పోస్టల్ బ్యాలెట్‌లను ప్రొసిజర్ ప్రకారం కౌంటింగ్ చేయాల్సి ఉంటుందన్నారు. పార్లమెంటుకు సంబంధించిన ఈవిఎం కౌంటింగ్ ఒకరూంలో, అసెంబ్లీకి సంబంధించిన ఈవిఎం కౌంటింగ్ ఒకరూంలో చేయాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ గైడెన్స్ ప్రకారం ప్రతి కౌంటింగ్ హాల్‌లో 14 కౌంటింగ్ టెబుల్స్, ఒక రిటరి ్నంగ్ టెబుల్ ఉంటుందన్నారు. 14 టెబుల్స్‌లో ఒక టెబుల్‌పై మెష్ ఎంక్లోజర్‌తో కూడిన వివిప్యాట్ కౌంటింగ్ బూత్‌లను ఏర్పాటుచేయాలని కలెక్టరు అదేశించారు. రిటర్నింగ్ అధికారులతో సమన్వయం చేసుకొని వివిప్యాట్ కౌంటింగ్ బూత్ ఏర్పాటు చేసే పనులు రేపటి నుండి మొదలు పెట్టాలని ఇరిగేషన్, ఆర్ అండ్ బి, టిడ్కో ఎస్ఈలను కలెక్టరు అదేశించారు.

---

# పదవతరగతి ఫలితాలను విశ్లేషించి ప్రణాళికలు సిద్ధం చేయండి

-వచ్చే విద్యాసంవత ్సరం లెన్స్‌ద్వారా పనితీరు అంచనా

-రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్



**నంద్యాల విద్య, మే 18, ప్రభాతవార్త:** రాబోయే విద్యసంవత ్సరం 10వ తరగతి బోర్డు ఫలితాలు సమీక్షించడానికి కొత్త లెన్స్ ఉపయోగించడం దా ్వరా అశించిన ఫలితాలు నిర్ధారించుకోవాలని రాష్ట్రవంలోని అయా జిల్లా విద్యాశాఖాధికారులందరికి విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ప్రతే ్యక చర్యలు చేపట్టాలని అదేశాలు జారీచేశారు. ఈమేరకు విద్యతో పాటు విద్యార్థుల ఉపాధిని మెరుగుపరచడం అనేది వ్యకి ్తగత స్థాయి నాణ్యత, లోతుగా ఉన్న జ్ఞానాన్ని పెంపొందించేందుకు నూతన ప్రణాళికలు రూపొందించామని పేర్కొన్నారు. పదవతరగతి ఫలితాలు విశ్లేషించడానికి కొత్త విధానం అవసరమని పేర్కొన్నారు. అధిక నాణ్యత విద్యను అదించడానికి సరిపోవని పేర్కొన్నారు. ఈఏడాది 10వ తరగతి బోర్డు పరీక్షల్లో మున్సిపల్ పాఠశాలు సగటున 355, 366, 390 మార్కులు సాధించారని జిల్లా పరిషత్ పాఠశాలలు వరుసగా 358, 371, 385 మార్కుల అంచనాల్లో ఉన్నాయన్నారు. ఇది అశించిన దానికంటే తక్కువగా ఉన్నాయని దీన్ని పెంచాలని సూచించారు. వచ్చే విద్యాసంవత ్సరానికి వారి పనితీరును అంచనా వేయడానికి 1, 2, 3 యూనిట్ టెస్టులతో పాటు అఫెర్లీ, వార్షిక, ఫ్రిఫైనల్ పరీక్షల అసిసెస్‌మెంట్‌ను పదవతరగతి బోర్డు పరీక్షకు ముందు పనితీరును అంచనా వేయడం జరుగుతుందన్నారు. రాబోయే విద్యాసంవత ్సరంలో 70 శాతం అంతకంటే ఎక్కువ సాధించాలనే లక్ష్యంతో ఉపాధ్యాయులు పనితీరును పెంచుకోవడానికి వ్యూహరచన చేయాల్సి ఉందని విద్యాఫలితాలు గణనీయంగా పెంచడంలో రాష్ట్రస్థాయి విద్యపనితీరు మెరుగుపరచాలని ఆయన అదేశించారు. రాబోయే విద్యాసంవత ్సరం జూన్ 12న ప్రారంభమయ్యే పాఠశాలల్లో నూతన ప్రణాళికను అమలు చేయాలని సూచించారు.

# శ్రీమద్దిలేటిస్వామి ఆలయానికి రూ.6.77 లక్షల ఆదాయం

**బేతంచెర్ల, మే 18, ప్రభాతవార్త ః**

ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహాస్వామి, శ్రీమహాలక్ష్మీ అమ్మవారి ఆలయానికి రూ.6,77,315ల ఆదాయం చేకూరినట్లు ఈఓ రామాంజనేయులు శనివారం తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ సరిసరాలన్ని జనసందోహంగా మారాయి. మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షంతో పలువురు భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. శనివారం స్వామివారిని దర్శించుకున్న భక్తులు వివిధ సేవలు లడ్డు ప్రసాదాలు, వసతి గదుల అద్దెల రూపంలో ఈ మొత్తాన్ని చెల్లించినట్లు ఈఓ తెలిపారు. అలాగే పలువురు భక్తులు స్వామివారి అమ్మవార్లకు విరాళాలను సమర్పించారు.

---

# సైకిల్ స్పీడా..లేక ఫ్యాన్ జోరా..!



:- ప్రభుత్వ వ్యతిరేక పవనాలు వీస్తున్నాయా..?

:- పోలింగ్‌లో ఎవరికి అనుకూలంగా ఉన్నారు..

:- వైసిపికి హ్యాండ్ ఇచ్చిందెవరు..మద్దతిచ్చిందెవరు..

:- మూడు మడలాల్లో ఓటరు మద్దతు ఎవరికి పలికారు..





2లో

ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పత్తికొండ నియోజకవర్గ పరిధిలో ఎవరికి అనుకూలం అంటూ ఆయా రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలలో ఉత్కంఠతో పాటు సామాన్య ప్రజలు కూడా సమాలోచనలతో జోరుగా చర్చించుకుంటున్నారు. ముఖ్యంగా మండలాల్లో పోలింగ్ శాతం పెరగడంతో ఇప్పుడు ఒకటే చర్చ. ఎవరికి వ్యతిరేక పవనాలు..ఎవరికి అనుకూల పవనాలు ఉన్నాయనేది ఎవరికి వారు లెక్కలు వేసుకుంటున్నారు. అయితే ఈసారి మాత్రం పత్తికొండ నియోజకవర్గ పరిధిలో మార్పు తప్పదని పలువురు మేధావులు అభిప్రాయం వ్యక్తం చేస్తూ మండలాల వారిగా లెక్కలు వేసుకుంటున్నారు. వైసిపి తరుపున ఎమ్మెల్యే శ్రీదేవమ్మ,కూటమి తరుపున టిడిపి పార్టీకి చెందిన కెఈ శ్యాంబాబు బరిలో ఉన్నారు. సైకిల్ స్పీడ్ పెంచనున్నారా..లేక ఫ్యాన్ వేగం పెంచనున్నారా..అనేది తెలియాలంటే జూన్ 4వరకు వేచి చూడాల్సిందే. అయితే ప్రస్తుత పరిస్థితి చూస్తే మార్పు తప్పదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

పత్తికొండ,మే 18,ప్రభాతవార్త :

---

### స్ట్రాంగురూమ్‌ల వద్ద 24గంటలు 7అంచుల నిరంతర నిఘా - కలెక్టరు



**నంద్యాల, మే 18,ప్రభాతవార్తప్రతినిధి :** పార్లమెంటు, అసెంబ్లీ సియోజక వర్గాలలకు సంబందించి అర్జియం,శాంతిరాం ఇంజనీరింగు ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగు రూమ్‌ల వద్ద 7అంచుల నిరంతర నిఘా ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు, యస్‌పి రఘువీరారెడ్డిలు చెప్పారు. శనివారము సాయంత్రము ఈవీయంలు భద్ర పరచిన అర్జియం, శాంతిరాంఇంజనీరింగు, ఫార్మసీ కాలేజిలో ఉన్న రూములను యస్‌.పి, కలెక్టరు పరిశీలించారు.ఈసందర్భముగా వారు మాట్లాడుతూ అక్కడ విదులు నిర్వహిస్తున్న పోలీసులు, సాయుద బలగాలు 24ఇంటు7 గంటలు నిరంతర నిఘాకెమెరాలతో పర్యవేక్షించాలని అదేశాలు జారీ చేశారు. కౌంటింగు ప్రక్రియ పూర్తి అయె ్యంత వరకు స్ట్రా ్టంగు రూమ్‌ల వద్ద నిరంతరము అప్రమత్తంగా వుంటూ ఎటువంటి అవాంచనీయ సంఘటనలకు అస్కారము లేకుండా పటిష్ట భద్రతను కల్పించాలని భద్రాతా సిబ్బందిని అదేశించారు.కౌంటింగు ప్రక్రియ ముగిసే వరకు అర్జియం,శాంతిరాంఇంజనీరింగుచ, ఫార్మసీ కళాశాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. జిల్లాఓ ఎవరైనా హింసాత్మకమైన ఘటనలకు పాల్పనడితే విద్వేషాలు రెచ్చగొట్టే విదముగా వ్యవహింరించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. 144సెక్షన్ అమల్లో ఉన్నందున ఎక్కడ కూడా 1గురు అంతకు మించి గుంపులు గుంపులుగా ఉండరాదని అనుమతులు లేకుండా ఎక్కడ సభలు, ప్రచారాలు నిర్వహించకూడదన్నారు. ఎవరైనా అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారము కఠిన చర్యలు తప్పవన్నారు.

---

# విచ్చలవిడిగా ఆర్‌ఓ ప్లాంట్

:- ప్రజల ప్రాణాలతో చెలగాటం

:- మామూళ్ల మత్తులో అధికారులు..



**ఆదోని,మే 18,ప్రభాతవార్త :** ప్రతిఒక్క వ్యక్తి ఏం పని చేసినా..బయటికి వెళ్లి వచ్చినా..అసలే వేసవికాలం అందుకే ముందుగా నీళ్లు అంటారు. అది ముందుగా మినరల్ వాటరా.. లేక జనరల్ వాటరా..అని అడుగుతారు. మినరల్ వాటర్ అయితే ఆరోగ్యం బాగుంటుందనే ఆశతో మినరల్ వాటర్ తాగేందుకు ప్రతిఒక్కరు మక్కువ చూపుతారు. సామాన్య ప్రజలయితే తప్పని పరిస్తితుల్లో మున్సిపాలిటీ వాటర్‌ను తాగుతుంటారు. కాకపోతే నేటి సమాజంలో ప్రతిఒక్క వ్యక్తి ఆరోగ్యం బాగుంటేనే ఏమైనా చేసుకోవచ్చని ముందుగా ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ మినరల్ వాటర్‌ను సేవిస్తారు. అందుకే ప్రతిఒక్క వ్యక్తి మినరల్ వాటర్‌పై మక్కువ చూపుతారు. డబ్బు పెట్టి కొనుగోలు చేసి సేవిస్తున్నారు. అయితే వ్యాపారులు దీనిని ఆసరాగా చేసుకుని ఆదోనిలో మినరల్ వాటర్ ప్లాంట్లు విచ్చలవిడిగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. కొన్ని మినరల్ వాటర్ ప్లాంట్లు నాణ్యమైన మినరల్ వాటర్‌ను అందించకుండ నామమాత్రంగా ఫిల్టర్ చేసి నీటిని ప్రజలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే కొన్ని మినరల్ వాటర్ ప్లాంట్లకు ఎటువంటి అనుమతులు లేకుండానే వ్యాపారం కొనసాగిస్తున్నారు. అయితే అధికారులు మాత్రం అటువైపు చూసిచూడనట్లుగా వ్యవహరిస్తూ ఉండడం గమనార్హం. మినరల్ వాటర్ ప్లాంట్లపై దాడులు నిర్వహించకపోవడంపై పలు అనుమానాలకు దారితీస్తుంది. లేకపోతే అధికారులు మామూళ్ల మత్తులో తూగుతున్నారా..అని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొన్ని ఆర్‌ఓ ప్లాంట్లలో ఎలాంటి క్వాలిటీ నీరు అందించకుండ నాసిరకం వాటర్‌ను ప్యాకింగ్ చేసి అమ్ముకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విధంగా చేయడం వల్ల వ్యాపారస్తులు మూడు పూలు..ఆరు కాయలుగా..వ్యాపారం చేసుకుంటూ డబ్బును సొమ్ము చేసుకుంటున్నారు. కానీ ఆ నీరు తాగిన ప్రజలు మాత్రం అనారోగ్యాల పాలై ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన దుస్థితి ఏర్పడింది. పట్టణంలో విచ్చలవిడిగా కొత్తకొత్తగా ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారం కొనసాగిస్తున్నా మున్సిపల్,రెవెన్యూ అధికారులు మాత్రం ఇంతవరకు ఏ ఒక్క ఆర్‌ఓ ప్లాంట్‌పై దాడులు చేసిన దాఖలాలు లేవని ప్రజలు చర్చించుకుంటున్నారు. అయితే ఈ ఆర్‌ఓ ప్లాంట్లకు ఇన్‌డైరెక్ట్‌గా అధికారులు సహకరిస్తున్నారా..?అధికారుల సహకారం లేకపోతే ఎందుకు ఆర్‌ఓ ప్లాంట్లపై దాడులు చేయడం లేదు..అని పలు అనుమానాలకు తావిస్తుంది. ఏదేమైనా ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని వ్యాపారం చేసుకుంటున్న వ్యాపారస్తుడు బాగుపడుతున్నాడు కానీ ఆ నీళ్లను కొనుగోలు చేసి తాగిన ప్రజలు మాత్రం అనారోగ్యాల బారిన పడుతున్నారు. డబ్బు పెట్టి కొనుగోలు చేసి రోగాలు కొని తెచ్చుకుంటున్నట్లు ప్రజల యొక్క పరిస్థితి ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు చొరవ చూపి చర్యలు తీసుకుంటారో లేదో వేచిచూడాల్సిందే..

---

# సుండిపెంట ప్రదాన రహదారులకు మొక్షమేన్నడు...?

### చినుకుపడితే చిత్తడే చిత్తడి...!

### అధ్వాన స్థితిలో దర్శనమిస్తున్న రోడ్లు








**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రభాతవార్త :**

పేరు గోప్ప ఊరు దిబ్బ అన్నచందంలా సుండిపెంట ప్రదాన రహదారులు అద్వానంగా నీటికుంటలతో దర్శనమిస్తున్నాయి.చినుకు పడితే సరి కాలనీ ప్రదాన రోడ్లన్ని చిత్తడి చిత్తడిగా నీటి కుంటలుగా చేరుతున్నాయి.నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలం మండలం సుండిపెంట గ్రామములో రోడ్లన్ని గుంతలమయమై కాలనీ వాసులకు చుక్కలు చూపిస్తున్నాయి.సుండిపెంటలో ఏండ్ల తరబడి పూర్వ వేసిన రోడ్లు మాత్రమే దర్శనమిస్తునా ్నయే కాని నూతన రోడ్లకు శ్రీకారం చుట్టిన నాధుడే లేడంటునా ్నరు కాలనీ ప్రజలు.పేరుకేమో శ్రీశైలం నియేజకవర్గం పరిస్థితులున్ని ఎక్కడ వేసిన గోంగలి అక్కడే అన్న చందంలా దాపురించినాయి అంటున్నారు కాలనీ వాసులు.పాలకులేందరు మారిన సుండిపెంట ప్రదాన రహదారుల సమస్యపై స్పదించకపోవడం కాలనీ వాసుల దురదృష్టకరం.సుండిపెంట కాలనీ వాసులను ప్రజాప్రతినిధులు ఓటర్లుగా మాత్రమే మలుచుకుంటున్నారు తప్ప సమస్యలపై మాటదాట వేసే దోరణి చేస్తున్నారని కాలనీ ప్రజలు అంటున్నారు.సుండిపెంట గ్రామములో బస్టాండు,అంబెద్కర్ సెంటర్,చాపల మార్కెట్,సులేమాన్ సెంటర్,అక్కమ్మ సెంటర్,వెస్ట్రన్‌కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రదాన రోడ్లన్ని గుంతలు పడి అస్తవ్యస్థంగా నెలకోని ఉన్నాయి.ప్రదాన రహాదారుల్లో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలు జరిగిన సంఘటనులు కూడ ఉన్నాయి.అదే విధంగా పాదాచారులకు,స్కూలు విధ్యార్థులు,ఉద్యోగులు,ముసలి వారి అవస్తలు ఇక చెప్పనక్కర్లేదు.ఏండ్ల తరబడి వేసిన రోడ్లను ఇక పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.ప్రజాప్రతినిధులు సందుల్లో,గోందుల్లో రోడ్లు వేయించామని గోప్పలు చెప్పుకుంటున్నారని ప్రదాన రోడ్ల పరిస్థితికి వచ్చేసరికి పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు కాలనీ ప్రజల నుండి వెల్లవేత్తుతున్నాయి.అస్తవ్యస్తమైన ప్రదాన రోడ్లతో దినదినము ఏమిటి ఈ కర్మ అన్నట్లు దుమ్మెత్తిపోస్తున్నారు పాలకులపై కాలనీ ప్రజలు.స్థానిక ప్రదాన రోడ్ల సమస్య తీరేదేన్నడు అంటూ ఎదురు చూపులు చూస్తునే కాలనీ ప్రజలు కాలం వేల్లదీస్తున్నారు.సుండిపెంట ప్రదాన రోడ్ల దుస్థితిని మార్చలని కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## సైకిల్ స్పీడా..లేక ఫ్యాన్ జోరా..!

(మొదటి పేజీ తరువాయి)

**వైసిపికి హ్యాండ్ ఇచ్చిందెవరు..** :- పత్తికొండ నియోజకవర్గంలో గత ఎన్నికల్లో పోలిస్తే ఈసారి ఎన్నికల్లో పలువురు మనస్తాపంతో వైసిపికి హ్యాండ్ ఇచ్చారని స్పష్టంగా తెలుస్తుంది. ముఖ్యంగా నియోజకవర్గంలోని మూడు మండలాల్లో అధిక ఓటు బ్యాంక్ ఉన్న కురువ సామాజిక వర్గం బోయ సామాజిక వర్గం వైసిపికి బలమైన శక్తిగా ఎప్పుడు అండగా ఉంటూ ధైర్యాన్ని ఇస్తూ వచ్చింది. అయితే ప్రతి మండలంలో గొంతుకలో ఎదురు ప్రశ్నించని కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ మిగిలిన వారికి అందుబాటులో ఉండక ఆశించిన వారికి ఎటువంటి న్యాయం చేయకపోవడం,చుట్టూ ఉన్న వారికి తప్ప మిగిలిన వారిని విస్మరించడంతో కుల సంఘాల నాయకులు కొందరు సంఘాలకే కొమ్ము కాస్తూ మిగిలిన సంఘాలను విస్మరిస్తూ తాము మాత్రమే గొప్ప అని చెప్పుకుంటూ ఉండడంతో ఈసారి ఎన్నికల్లో పలువురు కురువ బోయ(బిసి)సామాజిక వర్గం నేతలు ఇతర అనుమానిత నేతలు మనస్థాపంతో ప్రచారానికి దూరంగా ఉండడం,క్యాడర్‌కు మీ ఇష్టం అని చెప్పడంతో వైసిపికి మాత్రం భారీగా నష్టం చేకూరే అవకాశం మెండుగా ఉంది. ముఖ్యంగా గతంలో ఎవరి బలం అయితే వైసిపికి అండగా నిలిచిందో అదే బలం ప్రస్తుత ఎన్నికల్లో వైసిపి గెలుపుపై అనుమానాలు రేకెత్తేలా చేసింది. మూడు మండలాల్లోనూ ఎవరికి మెజార్టీ..వస్తుందోనని ఎవరికి వారు లెక్కలు కడుతున్నారు. తుగ్గలి మండలంలో టిడిపి అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుందని అలాగే పత్తికొండ అర్బన్ నుంచి మంచి మెజార్టీ వస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక వెల్దుర్తిలో నువ్వా..నేనా..అనేలా ఎన్నికలు జరిగినా టిడిపికి మెజార్టీ వస్తుందని టిడిపి నాయకుల కృషితో ఇక్కడ భారీ మెజార్టీ కచ్చితంగా వస్తుందని టిడిపి నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. వైసిపికి పత్తికొండ,వెల్దుర్తి కంచుకోట అయినా పత్తికొండ అర్బన్,వెల్దుర్తి మండలం వైసిపికి గత ఎన్నికల్లో వచ్చినట్లు భారీగా మెజార్టీ సాధ్యం కాదని ముఖ్యంగా పత్తికొండ అర్బన్ కూటమి భారీగా బలపడడం జరిగింది. పత్తికొండ అర్బన్ ఈసారి హోరాహోరీ తప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇక తుగ్గలిలో కూడా నువ్వా..నేనా..అనే రీతిలో ఎన్నికలు జరిగాయి. వైసిపికి స్వల్ప మెజార్టీ వస్తుందని కానీ గత వైభవం మాత్రం దక్కదని పలువురు చర్చించుకుంటున్నారు. మరి ఈ మూడు మండలాల్లో లెక్కలు ఓటర్ల అభిప్రాయాలు,నాయకుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుంటూ ఈసారి పత్తికొండ నియోజకవర్గంలో మార్పులు ఖాయమని సంకేతాలు అభిప్రాయం వ్యక్తం అవుతున్నాయి. మరి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలపై ఆశలు పెట్టుకుని అలాగే 40ఏళ్ల చరిత్రలో ఇటువంటి అభివృద్ధి ఎప్పుడు జరగలేదని ఎమ్మెల్యే మాత్రమే అభివృద్ధి చేశారని ఎన్నికల బరిలో దిగిన వైసిపికి సంక్షేమ పథకాలు అందుకున్న లబ్దిదారులు మద్దతు ఇచ్చారో లేక కూటమి వైపు మొగ్గు చూపారో తెలియాలంటే జూన్ 4వరకు వేచి చూడాల్సిందే. మరి ఎవరి అంచనాలు ఎలా ఉన్నా ఎవరి లెక్కలు ఎలా ఉన్నా ఓటరు దేవుళ్ల ఆశీర్వాదం ఎవరికి దక్కిందో సమాచారంతో సహా లెక్కలతో బయటపడాలంటే రెండు వారాలు ఆగాల్సిందే మరి.. జూన్ 4న సైకిల్ స్పీడా..లేక ఫ్యాన్ జోరు.. కొనసాగుతుందో వేచిచూద్దాం..

## ఎన్నికల కమిషన్ గైడెన్స్‌ప్రకారం కౌంటింగ్ విధులను బాధ్యతతో నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

కౌంటింగ్ హాల్‌లో చివరగా కూర్చొని ఏజెంట్లకు కన్పించే విధంగా పెద్ద బ్లాక్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. బ్లాక్ బోర్డలలో క్రమ సంఖ్య, అభ్యర్థుల పేర్లు, రౌండ్లు అనే కాలమ్స్ కూడ మే 23వ తేది నాటికి తయారు చేసుకోవాలన్నారు. కౌంటింగ్‌రోజున అవసరమయ్యే సామాగ్రి మొత్తం రిటర్నింగ్ అధికారులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల పేర్లతో ఫ్రి ప్రింటెండ్ షీట్లు రౌండ్ల వారిగా ఉండాలన్నారు. మీడియా సెంటర్‌లో కౌంటింగ్ ప్రక్రియ కనిపించేవిధంగా స్క్రీన్ ఏరా ్పటు చేయడం జరుగుతుందన్నారు. కంప్యూటర్, ఇంటర్నెట్, ప్రింటర్ సదుపాయాలు కల్పించడంతో పాటు టివిలను కూడ ఏర్పాటు చేసుకోవాలని సమాచార శాఖ అధకారిని కలెక్టరు అదేశించారు. మీడియా వారికి రౌండ్ వారిగా కౌంటింగ్ సమాచారం అందించేందుకు ప్రతే ్యక మెసెంజర్‌లను రిటర్నింగ్ అధికారులను నియమించుకోవాలన్నారు. ట్రెజరీ స్ట్రాంగ్‌రూంలలో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్‌లను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కౌంటింగ్‌కు 24 గంటల ముందుగా క్లోజ్‌డ్ వెహికల్‌లో ట్రాన్స్‌పోర్టు ద్వారా యూనివర్శిటి వద్దకు వచ్చి రూంలో భద్రపరచాలని పోస్టల్ బ్యాలెట్‌నోడల్ అధికారిని కలెక్టరు అదేశించారు. రిటర్నింగ్ అధికారులకు సహకారం అందించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక జిల్లా అధికారిని నియమించామని అయా జిల్లా అధికారులు బాధ్యతతో విధులు నిర్వర్తించాలని కలెక్టరు సూచించారు. సమావేశంలో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి బార్గవ్‌తేజ, అధోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టరు శివ నారాయణ్‌శర్మ, అదనపు ఎస్పీ నాగరాజు, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషిరెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళీ, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టరు చల్లా కళ్యాణి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**కర్నూలు న్యూసిటి, మే 18, ప్రభాతవార్త:** క్రీడాకారులు తమకు అందించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని మేటి క్రీడాకారులుగా రాణించాలని జిల్లా అభివృద్ధి అధికారి భూపతిరావు, జిల్లా ఓలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు అన్నారు. శనివారం కర్నూలు నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మైదానం నందు కర్నూలు నగర పాలక సంస్థ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధ్వర్యంలో వేసవి వూషూ శిక్షణ శిబిరాన్ని ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. ఈసందర ్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి భూపతిరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డా.జి సృజన అదేశాల మేరకు కర్నూలు నగర పాలక సంస్థ కమిషనరు భార్గవ్‌తేజ సహకారంతో కర్నూలు నగరంలో 25 వేసవి శిక్షణా శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు చదువుతో సమానంగా క్రీడలకు కొంత సమయాన్ని సాధనకు కేటాయించి ఉత్తమ క్రీడాకారులుగా రాణించాలన్నారు. జిల్లా ఓలంపిక్ సంఘం కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ చిన్నారులు వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలకు ఎదగాలని అకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా ఓలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శి యోగాచార్య అవినాష్‌రెడ్డి, వూషు శిక్షకులు శ్రీనివాసులు, సీనియర్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు. అంతకు మందు క్రీడాకారులకు పౌష్టికాహారాన్ని అందించారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలకు చిన్నారులను చేరువ చేయండి

-గ్రంధాలయ అధికారి మధుశేఖర్



**బేతంచెర్ల, మే 18, ప్రభాతవార్త:** వేసవి సెలవులను పురష్కరించుకొని విజ్ఞాన బాండధారాలైన గ్రంధాలయాల్లో నిర్వహించే విజ్ఞాన వేసవి శిక్షణ శిబిరాలకు చిన్నారులను చేరువచేయడంలో తల్లిదండ్రులు బాధ్యతగా భావించాలని గ్రంధాలయ అధికారి మధుశేఖర్ శనివారం కోరారు. వేసవి శిక్షణలో భాగంగా విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ శిక్షణ, పఠనాశక్తి పెరిగేందుకు కథలు చదివించడం, సృజనాత్మకశక్తిని వెలికితీసేందుకు డ్రాయింగ్ నేర్పించడం జరుగుతుందని ఈసేవలను పిల్లలకు ఉపయోగపడేలా తల్లిదండ్రులు చొరవచూపాలని ఆయన కోరారు. గ్రంధాలయాలకు వెళ్లడం అనేది అలవాటు చేయడం వల్ల విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు చక్కటి మార్గాన్ని ఏర్పరిచిన వారు అవుతారని ఆయన అన్నారు. ఆయనతో పాటు విద్యార్థులు, ఉపాధ్యాయుడు జాకీర్ వుశేన్‌లు ఉన్నారు.

## తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాల్లో కర్నూలు విద్యార్థుల ప్రభంజనం

**నంద్యాల విద్య, మే 18, ప్రభాతవార్త:** తెలంగాణ ఈఏపీసెట్ ఫలితాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. శనివారం తెలంగాణ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్రా వెంకటేషం ఫలితాలను విడుదల చేశారు. టాప్ 5లో కర్నూలు జిల్లా నుంచి ఇద్దరు విద్యార్థులు అగ్రగామిగా నిలిచారు. ఇంజనీరింగ్ విభాగంలో హర్ష రాష్ట్ర రెండవ ర్యాంకు సాధించగా సాయి యశ్వంత్‌రెడ్డి 5వ ర్యాంకు సాధించారు. ఇంజనీరింగ్ మొదటి ర్యాంకులో శ్రీకాకుళం విద్యార్థి అగ్రికల్చర్ ఫార్మసీలో మొదటి ర్యాంకు మదనపల్లి విద్యార్థికి దక్కాయి. తెలంగాణ రాష్ట్రంలో కూడ రాష్ట్ర విద్యార్థులు ర్యాంకులు సాధించడం రాష్ట్రానికే గర్వకారణంగా నిలుస్తుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## దయేరియాకేసులపై ప్రత్యేక శ్రద్ధతీసుకోండి



**నంద్యాల, మే 18,ప్రభాతవార్తప్రతినిధి :** అతిసారా వ్యాది బారీన పడికుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారి వెంకటరమణ మెడికల్ ఆఫీసర్లకు అదేశాలు జారీ చేశారు. శనివారము కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి మంజువాణీ, అర్‌డబ్యుయ్ ఎస్‌ఈ మనోహరులతో కలిసి డయోరీయా వ్యాది నయంత్రణపై సంబందిత అదికారులతో డియంహెయచ్ఓ సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా అయన మాట్లాడుతూ జిల్లా కలెక్టరు అదేశాల మేరకు జిల్లాఓ డయోరీయా వ్యాది ప్రభలకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. త్రాగునీరు కలుషితము కావడము త్రాగు నీటిని క్లోరినేషన్ చేయకపోవడము పారిశుద్యము లోపం తదితర లోపాలపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని అదేశించారు. గ్రామస్తుల్లో క్లోరినేషన్ చేసిన సురక్షితమైన కాచి చల్లార్చిన నీటిని తాగేలా, సలహాలివ్వాలని సూచించారు. పరిసరాల వ్యక్తిగత శుభ్రత గురించి ప్రజలకు అవగామణ కలిగించాలన్నారు. ప్రతివారము మంచినీటి ట్యాంకులను శుభ్రము చేయించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడముతో పాటు క్లోరినేషన్ చేసిన నీటిని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైను, లీకేజిల మరమ్మత్తులు ముమ్మరము పారిశుద్య పనులు చేపట్టి పరిశుభ్రంగా వుంచేందుకు చర్యలు తీసుకోవాలని వారు అదేశించారు. వర్షాలు కురుస్తున్నప్పుడు గ్రామాల్లో పైపులైను పగలడము ట్యాంకుల్లో కలుషితము నీరు చేరడము వల్ల దయోరీయా లాంటి సమస్యలు ఎక్కువ అవుతాయనా న్నరు. వీటిని నిత్యం పరిశీలిస్తు ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలని చెప్పారు.

## వైభవంగా కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు



**హొళగుంద,మే 18,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో శనివారం ఆర్యవైశ్యుల దైవమైన శ్రీ కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ సింగంశెట్టి,కృష్ణమూర్తి,సంఘం సభ్యుల ఆద్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. బస్టాండ్ పక్కనున్న బావి నుంచి గంగి పూజ చేసి ఊరేగింపుగా శ్రీ అయ్యప్పస్వామి గుడి దగ్గరున్న శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులకు భోజన వసతి కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవంతుడైన శివుని ప్రేరణచే వైశ్యులు భూలోకమండలి పదునెనిమిది పట్టణాలలో ఆవిర్భవించారన్నారు. పెనుగొండ వారి ముఖ్య పట్టణమని మిగిలిన పదిహేడు పట్టణాలు వరుసగా ధర్మ,ధనద,పాంచాల,నిరవద్య,జననాథ,క్షీరకాసార, దిండులూర,ఏలూరు,ఘంటశాల,తిగుణిత, ఘనభీమ,విశాఖ,కళింగ,నృశింహ,వీరనారాయణ,ఆచంట,సగరము అన్నారు. ఈ పురాణములో కొన్ని శాసనముల ఉదహరించబడినాయన్నారు. వాటిలో తామరాడ శాసనము,బాపట్ల తాలుకలోని పెదచెరుకూరు శిలాశాసనము,విష్ణువర్ధనుని ఇక్షుగ్రామ తామ్రశాసనములు,చాళుక్యా కాలమునకు చెందిన విష్ణువర్ధనుని గురించి తెలుపుట వలన ఈ కథకు సంబంధిన కాలం సా.శ.10-11వ శతాబ్దం అయి ఉండవచ్చునని అన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి పలు ఆలయాలున్నాయని వీటిలో ప్రసిద్ధి చెందిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయం ఏపిలో పశ్చిమ గోదావరి జిల్లాలో పెనుగొండ అనే పట్టణంలో ఉందన్నారు. ఈ ఆలయం ఏడు అంతస్తులతో ఉన్న గాలిగోపురం,వివిధ వర్ణాలతో చక్కటి శిల్పకళతో అలరారుతూ ఉంటుందన్నారు. ఇది వైశ్యులకు పవిత్ర క్షేత్రమని పెనుగొండ క్షేత్రాన్ని వైశ్యుల కాశీగా బావిస్తారన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారి అవతారంగా హిందువులచే పూజింపబడే ఒక దేవతామూర్తి ప్రధానంగా గోమతి లేదా ఆర్యవైశ్యులు కులస్తులకు కులదేవత అన్నారు. ఈ కులస్తులు అధికంగా ఆంధ్ర,తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో నివసిస్తున్నారన్నారు.

## ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు



**ఆస్పరి,మే 18,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో శనివారం వాసవిమాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆద్వర్యంలో వాసవిమాత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం గంగపూజ,వాసవిమాత కళశాలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేశారు. భక్తులచే ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జునశర్మ ఆద్వర్యంలో కుంకుమార్చన,ఉత్సవమూర్తి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కర్నూలు వాసవిమాత సేవాదళ్ ప్రెసిడెంట్ పాలూరు కిషోర్ కుమార్,జిల్లా దేవాదాయ శాఖ ఇంజనీర్ శిరుగుప్ప సతీష్‌లకు మండల ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ పాలూరు చంద్రశేఖర్‌శెట్టి ఉపాధ్యక్షులు మణికంఠ,కార్యదర్శి పవన్‌కుమార్,కోశాధికారి సుధాకర్‌లు స్వాగతం పలికారు. వారికి పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించారు. వచ్చిన భక్తులకు అన్నదాన సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు ఆనంద్,వెంకటేష్,మోహన్‌కుమార్, అనిల్,రఘు,మహీదర్, సుబ్రమణ్యం,సూరయ్య,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్ ఎంసెట్-24 ఫలితాల్లో కర్నూలు ఎస్ఆర్ విద్యార్థుల ప్రభంజనం





**కర్నూలు విద్య, మే 18, ప్రభాతవార్త:** టిఎస్ ఎంసెట్-24 విడుదల చేసిన ఫలితాల్లో కర్నూలు ఎస్ఆర్ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించి ప్రభంజనాన్ని సృష్టించారని ఎస్ఆర్ విద్యార్థుల జోనల్ ఇంచార్జీ టి రఘువీర్ తెలిపారు. వివిధ కేటగిరిలలో రాష్ట్రస్థాయిలో కురువ రమేష్ 583వ ర్యాంకు, బత్తుల రాజేష్ 1571, యం చరణ్ తేజ్ 1788, బత్తుల సాయి రమ్య 6816 ర్యాంకులు సాధించారు. పదివేలలోపు 30 మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారు. ఈవిజయానికి కృషిచేసిన ప్రిన్సిపాల్‌కు లెక్చరర్‌లకు బోధనేతర సిబ్బందిని టి రఘువీర్ అభినందించారు. గ్రామీణ స్థాయి విద్యార్థులతో రాష్ట్రస్థాయిలో టాప్ ర్యాంకు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు, విద్యాసంస్థకు పేరు ప్రతిష్టలు తెచ్చిన విద్యార్థులను టి రఘువీర్ అభినందించారు. ఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత వరదారెడ్డికి డైరెక్టరు సంతోష్‌రెడ్డికి, సిఈఓ సురేందర్‌రెడ్డి, జి ఎం రాజంద్రప్రసాద్‌రెడ్డికి జోనల్ ఇంచార్జీ రఘువీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో నైనా జాతీయస్థాయిలోనైనా ప్రతి ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థలు నెం.1గా నిలుస్తాయని మరోసారి నిరూపించాయి.

## ఈనెల 21, 22న సగం పట్టణం నీటి సరఫరా బంద్

### - పైప్‌లైన్ ఇంటర్‌కనెక్షన్ పనుల కోసం - మున్సిపల్ కమిషనరు



**నంద్యాల విద్య, మే 18, ప్రభాతవార్త:** ఈనెల 21, 22 తేదిల్లో నంద్యాల పట్టణంలోని సగం ప్రాంతాలకు నీటి సరఫరాను బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనరు నిరంజన్‌రెడ్డి శనివారం తెలిపారు. అమృత్ పథకం కింద పైప్‌లైన్ ఇంటర్‌కనెక్షన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో రెండు రోజుల పాటు నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని పేర్కొన్నారు. పట్టణంలోని టెక్కె, ఎస్‌బిఐ ఏటిఎం జంక్షన్ వద్ద ఈ ఇంటర్‌కనెక్షన్ పనులు జరుగుతున్నాయి. దీంతో ఎన్‌జిఓ కాలనీ, విశ్వనగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, లలితానగర్, నూనెపల్లి, కంసాల వీధి, మంచినీళ్ళ బావి, ఎస్‌బిఐ కాలనీ, నంద్యాల గార్డెన్స్, సరస్వతీనగర్, గోపాల్‌నగర్, గిరినాథ్‌సెంటర్, సాయిబాబానగర్, దేవనగర్, విసి కాలనీ, హనిఫ్ నగర్, శ్యాంనగర్, గ్రీన్ సిటి, ఆర్‌ఎఫ్ రోడ్డు, బొగ్గులైన్, గట్టాల్ నగర్, గాంధీనగర్, ఇస్లామ్‌పేట, బలిజపేట, గోళ్ళపేట, బొమ్మలసత్రం, విజయనగర్ కాలనీ, ఆర్‌అండ్‌బి గేస్ట్‌హౌస్ ఏరియా, నూనెపల్లె, సాధిక్ నగర్, నివర్తిపురం, ఏకలవ్యనగర్, గవర్నమెంట్ ఆసుపత్రి ఏరియా, విజయబాను కాటన్‌మిల్లు ఏరియా, శంకరయ్య వీధి, దర్గా సందు, కొలిమిపేట, భూమా నగర్, బెన్ని కాంప్లెక్స్ ఏరియా, వినాయక నగర్ తదితర ఏరియాలకు నీటి అంతరాయం ఏర్పడుతుంది. ఈప్రాంత పట్టణ ప్రజలు ఈనెల 19, 20 తేదిల్లో మున్సిపాలిటి సరఫరా చేయు నీటిని నిల్వ ఉంచుకొని మున్సిపాలిటి అధికారులకు సహకరించాలని కమిషనర్ నిరంజన్‌రెడ్డి కోరారు. పట్టణ ప్రజలు తాగునీటి సరఫరాకు సహకరించాలని ఆయన కోరారు.

## బాటిల్స్‌లో పెట్రోల్ విక్రయాలపై ఈసి నిషేధం

### - అక్రమంగా అమ్మితే బంకు యజమానులపై క్రిమినల్ కేసులు





**నంద్యాల విద్య, మే 18, ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పె ట్రోల్ బంకుల్లో బాటిల్స్‌లో పెట్రోల్ విక్రయాలపై నిషేధం విధిస్తు ఎన్నికల కమిషన్ శనివారం ప్రతే ్యక అదేశాలు జారీచేసింది. అసె ంబ్లీ, పార్లమెంటు ఎన్నికల అనంతరం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విధ్వంసకర సంఘటనలు చోటుచేసుకున్నాయి. పల్నాడులో పెట్రోల్ బాంబుల సంఘటన రాయలసీమ తాడిపత్రిలో జరిగిన సంఘటనలు దృష్టిలో వుంచుకొని రాష్ట్ర ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా పెట్రోల్ బంకుల యజమానులకు అదేశించారు. రాష్ట్రంలోని ఏ పెట్రోల్ బంకుల్లోనైనా బాటిల్స్‌లో పెట్రోల్ విక్రయించారని తెలిసినా, ఫిర్యాదు అందినా క్రిమినల్‌కేసులు నమోదు చేసి పెట్రోల్ బంకులను సీజ్‌చేస్తామని ఆయన అదేశించారు. ఈనిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా అమలులోకి తక్షణమే వస్తాయని తెలిపారు.

## టీబి నివారణకు బిసిజి టీకా వేయించుకోవాలి

### - వైద్యాధికారి డాక్టర్ మోహన్



**పగిడ్యాల, మే 18,ప్రభాతవార్త :** పగిడ్యాల మండల పరిధిలోని 10 గ్రామ సచివాలయ పరిధిలో టీబి నివారణకు బిసిజి టీకా వేసేందుకు శ్రీకారం చుట్టామనీ,టీబి నివారణకు బిసిజిటీకా వేయించుకోవాలనీ పగిడ్యాల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ మోహన్ అన్నారు. శనివారం ఆయన ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారి డాక్టర్‌మోహన్ మాట్లాడుతూ క్షయవ్యాదినివారణ కోసం 60 సంవత్సరాలు పైబడిన వారికి గతంలో టిబి చికిత్సపొందిన వారికి, అదేవిధంగా షుగర్ పేషెంట్లకు పొగత్రాగేవారికి ఎత్తుకుతగ్గ బరువు లేకున్నవారికి టిబి నివారణకు బిసిజి కార్యక్రమం చేపట్టామన్నారు. ప్రాథమిక ఆరోగ్యపరిధిలో 4800 మంది అర్హులకు ప్రతి గురువారం వాక్సిన్ వేసే కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు.16వతేదీ 580మందికి టీకాలు వేశామనీ ఈ కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది పాల్గొనడం జరిగిందన్నారు. అర్హులైన వారు ఈటీకాను ఉపయోగించుకోని టీబి నివారించుకోవాలనీ వైద్యాధికారి డాక్టర్ మోహన్ కోరారు.

## మిద్దె బలరామిరెడ్డి మృతికి సంతాపం తెలిపిన కాటసాని తిరుపాల్‌రెడ్డి



**బనగానపల్లె,మే18,ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీకి చెందిన మిద్దె భూపాల్ తండ్రి మిద్దె బలరామిరెడ్డి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోదరుడు, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి శనివారం చెరువుపల్లె గ్రామానికి చేరుకుని బలరామిరెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వీరితోపాటు చెరువుపల్లె గ్రామ వైసీపీ నాయకులు మరియు కార్యకర్తలు మృతదేహానికి నివాళులర్పించారు.

## ఘనంగా వాసవీమాత జయంతి వేడుకలు



**ఆదోనిలీగల్, మే18, ప్రభాతవార్త;** పట్టణంలో ఆర్యవైశ్య సంఘం, మహిళా మండలి సంఘం ఆధ్వర్యంలో శనివారం వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానిక నగరేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారికి వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారి ఉత్సవమూర్తిని పల్లకిలో ఉంచి ప్రధాన రహదారులగుండా ఊరేగించారు. ఈ కార్యక్రమంలో 108 కలశలతో మహిళలు, చిన్నారులు డోలు, సన్నాయిల మధ్య ఊరేగింపుగా నగరేశ్వరస్వామి ఆలయం వరకు సాగింది. అనంతరం ఆలయంలో సామూహిక సంకల్పం, కుంకుమార్చన తదితర విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ వి.టి.ప్రకాష్, సెక్రటరీ కోట్ర వేణుగోపాల్, కోశాధికారి వై.సుబ్రహ్మణ్యం, టి.జి.రాంప్రసాద్, సూర్యమనోహర్, సంఘం సభ్యులు, ఆర్యవైశ్య మహిళా మండలి ప్రెసిడెంట్ ఎం.సరస్వతి, సెక్రటరీ వి.త్రివేణి, కోశాధికారి కోట్ర పుష్పలత, మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణకు లక్ష రూపాలయలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు హైదరాబాద్ వాస్తవ్యులు నాగా వెంకటేశ్వరరావు అనుదాత రూ.1,01,116/-ల విరాళమును పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు.తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## పగిడ్యాల తెలుగు విజ్ఞాన కేంద్రంలో వేసవి విజ్ఞాన శిబిరము




**పగిడ్యాల, మే 18,ప్రభాతవార్త :** పగిడ్యాల తెలుగు విజ్ఞాన కేంద్రంలో శనివారం వేసవి విజ్ఞాన శిబిరము గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ ఆద్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులచేత పుస్తకపఠనం చేయించారు. హితోపదేశ కథలోని "మిత్రలాభము " అనే కథను విద్యార్థుల చేత చదివించి కథలోని నీతిని గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ వివరించారు. ఈ కార్యక్రమంలో బీఈడి కళాశాల లెక్చరర్ సురేష్ నాయుడు విద్యార్థులకు వ్యాకరణం గురించి వివరించారు. " దేశ భాషలందు తెలుగు లెస్సా" అని తెలుగుభాష గొప్పదనం గురించి వివరించారు. విద్యార్థులు క్యారమ్స్, స్కిప్పింగ్స్, క్రికెట్ ఆటలు ఆడుకున్నారు. విద్యార్థులకు చాక్లెట్స్,బిస్కెట్లు అందజేశారు.

## ఏపీ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశపరీక్షలో పొందిన మార్కుల అధారంగా సీట్లు కేటాయింపు


**కర్నూలు విద్య, మే 18, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి వారి సూచనల మేరకు ఉమ్మడి జిల్లాలోని డా.బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో జూనియర్ ఇంటర్మీడియేట్‌లో మిగులు సీట్ల భార్తీకి అభ్యర్థులు ప్రవేశపరీక్షలో పొందిన మార్కుల అధారంగా 1:3 నిష్పత్తిలో రూల్ అఫ్ రిజర్వేషన్ ప్రకారం కౌన్సిలింగ్ 22-05-2024న బుధవారం చిన్నటేకూరు గురుకుల కళాశాల నందు, బాలికలకు 23-05-2024 గురువారం దిన్నెదేవరపాడు గురుకుల కళాశాల నందు నిర్వహించడం జరుగుతుంది. బాలురకు మొత్తం 248 సీట్లు ఖాళీలుండగా వీటిలో ఎస్సీ 172, బిసి 13, ఎస్టీకి 20, ఓసి 06, బిసి-సి 37, సీట్లు కలవని మెరిట్ జాబితాలో ఉన్న వారు హాజరుకావాలన్నారు. బాలికలకు మొత్తం 332 సీట్లు ఖాళీలుండగా వీటిలో ఎస్సీ 200, బిసి 35, ఎస్టీ 32, ఓసి 10, బిసి-సి 55, సీట్లు కలవని మెరిట్ జాబితాలో ఉన్నవారు హాజరు కావాలని అభ్యర్థులు వారి యొక్క మెరిట్‌కార్డు, అధార్‌కార్డు నకలు మరియు రేషన్‌కార్డు నకలుతో హాజరుకావాలన్నారు. ప్రవేశపరీక్ష రాయని విద్యార్థులకు సీట్లు కేటాయించబడవని స్పష్టం చేశారు. నిర్ధేశించిన కౌన్సిలింగ్ కేంద్రంలో ఉదయం 8.30 గంటల నుండి బిసి, ఎస్టీ, ఓసి అభ్యర్థులకు కౌన్సిలింగ్ ప్రారంభం అవుతుంది. ఎస్సీ అభ్యర్థులకు ఉదయం 11 గంటల తరువాత కౌన్సిలింగ్ ఉంటుంది కాబట్టి వాటర్ బాటిల్స్, లంచ్ బాక్సులు తెచ్చుకోవాల్సిందిగా పేర్కొన్నారు. మరింత సమాచారం కొరకు 08518 295601/ 9010070219 ఫోన్‌నంబర్లను సంప్రదించాలన్నారు.

## జి.యల్.ఎస్.ఆర్. ట్యాంక్‌లను శుభ్రం చేసిన సిబ్బంది



**నందికొట్కూరు,ఏ 18,ప్రభాతవార్త :** పట్టణంలోని సుబ్బారావుపేట, కాలేజిరోడ్, సాయిబాబపేట కాలనీలలో ఉన్న జి.యల్.ఎస్.ఆర్. ట్యాంక్‌లను మున్సిపల్ కమీషనర్ సుధాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు సిబ్బంది శుభ్రం చేశారు. శనివారం ట్యాంక్‌ల శుభ్రం చేయడమే కాకుండా వాటి పరిసరాలలో క్లీన్ చేసి బ్లీచింగ్ పౌడర్ వేశారు. కాలనీవాసులు కూడా ట్యాంకుల సమీపంలో చెత్తచెదారం వేయకుండ తమ వంతుగా తగు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ సిబ్బంది సూచించారు.

## ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థినికీ సీటు కేటాయించాలి



**కర్నూలు విద్య, మే 18, ప్రభాతవార్త:** కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయాల్లో ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థినికి సీటు కేటాయించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్)కర్నూలు జిల్లా సమితి అధ్వర్యంలో నగరంలోని సర్వశిక్ష అభియాన్ అఫీసులో సర్వశిక్ష అభియాన్ అడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి సోమన్న మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా చాల మంది విద్యార్థిని విద్యార్థులు మంచి చదువు కోసం క్రమశిక్షణ కోసం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో దరఖాస్తు చేసుకుంటున్నారని చాల మంది విద్యార్థులు ఇప్పటికే ఒక చాన్స్ అయిపోవడం వల్ల వాటిలోన వారికి సీటు రాకపోవడంతో చాల నిరాశపడుతున్నారని పేర్కొన్నారు. కర్నూలు జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో చాల మంది విద్యార్థిని తల్లిదండ్రులు వారి సొంత ప్రాంతాలను వదిలి వేరే ప్రాంతాలకు వలస వెళ్తున్నారని వారి వెళ్లె పరిస్థితుల్లో వారి పిల్లలను ఇంటివద్దనే వదలి వెళ్లలేనటువంటి పరిస్థితి. దీంతో వారితో పాటు విద్యార్థులను కూడ వెంట తీసుకొనిపోతున్నారని దీంతో విద్యార్థినీల చదువు మధ్యలోనే అగిపోతుందని పేర్కొన్నారు. కెజిబివిలలో ధరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థినికి అక్కడే సీటు వచ్చేలా చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో విద్యార్థినిలను, వారి తల్లిదండ్రులను కలుపుకొని (ఏపీసిఓ) అఫీసును ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర నాయకులు బాలాజీ, షఫి, సూరి, మౌలాలి, దుర్గన్న తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యానికి గురైన పాస్టర్‌కు ఆర్థికసాయం



**బేతంచెర్ల, మే 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని సిమెంట్‌నగర్ నందు యెహోవా యీరే చర్చి నందు పాస్టర్‌గా పనిచేస్తు అనారోగ్యానికి గురయి ఓపన్‌హార్టు సర్జరీ చేయించుకున్న డేవిడ్ బ్లెసి ంగ్టన్ కుటుంబానికి బేతంచెర్ల పాస్టర్స్ అసోసియేషన్ రూ.16,300లు ఆర్థికసాయం అందించినట్లు అసోసియేషన్ సెక్రెటరీ డివిఎస్ ప్రసాద్ శనివారం తెలిపారు. అసోసియేషన్‌లో సభ్యులుగా ఉండి ఏదైనా అనారోగ్య సమస్యలు ఎదురయితే వారికి అసోసియేషన్ ఆర్థికసాయం అందించి ఆదుకుంటుందని ప్రసిడెంట్ దాసన్న పేర్కొన్నారు. వారితో పాటు వైస్ ప్రసిడెంట్ సామేల్, పాస్టర్లు ఆనంద్, జయరాజు, సురేంద్ర, మల్లేష్‌బాబు, హెన్రిబాబులు ఉన్నారు.

## గిత్తా జయసూర్య గెలుపు ఖాయం-టిడిపి



**జూపాడుబంగ్లా, మే 18 ప్రభాతవార్త :** నందికొట్కూరు టిడిపి అభ్యర్థి గిత్తా జయసూర్య అఖండ మెజార్టీతో గెలువబోతున్నారని టిడిపి జిల్లా అధికార ప్రతినిది గిరీశ్వరరెడ్డి, మండల కన్వీనర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్‌లు ఆశాభావం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఐదేళ్లుగా జగన్ ప్రభుత్వ అరాచకలు, అస్తవ్యస్త విదానాలపై అలుపెరగని పోరాటం చేయశామన్నారు. టిడిపి మ్యానిఫోస్టోలో ఇచ్చిన హామీలు ప్రజల్లో బలంగా వెళ్లడం,జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ అరాచాకాలను తీవ్రంగా ఎండగట్టడం వంటివి ప్రజలపై విస్తృత ప్రభావం చూపాయన్నారు. జూపాడుబంగ్లా మండలంలో 82శాతం పోలింగ్ జరగడం టిడిపి విజయకేతనానికి శుభసూచిమన్నారు గిత్తా జయసూర్య గెలుపు ఖాయమన్నారు. కూటమి గెలుపుతోనే రాష్ట్రం అన్ని రంగాలలో అభివ ృద్ధి జరుగుతుందన్న ఆశతో ప్రజలు స్వచ ్ఛందంగా ఓటింగ్‌లో పాల్గొన్నారన్నారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు ఎలాంటి గోడువల జోలికి పోకుండా జూన్ 4 వతేది వరకు శాంతియుతంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు పిక్కిలి శ్రీనివాసులు, టిడిపి మండల నాయకులు మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, హనుమంతరెడ్డి, రవికాంత్, రవియాదవ్,తూడిచెర్ల సర్పంచ్ బాలమద్దిలేటి, క ృష్ణారెడ్డి, ఉశేనయ్య తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా మార్లమడికి రహదారి పనులు..



**హొళగుంద,మే 18,ప్రభాతవార్త :** మార్లమడికి నుండి హొళగుంద వరకు దాదాపు 5కి.మీల మేర రోడ్డు పనులు జోరుగా సాగుతున్నాయని జెఈ చంద్రశేఖర్ తెలిపారు. శనివారం జెఈ చంద్రశేఖర్,వైసిపి మండల కన్వినర్ షఫీవుల్లాలు రహదారి పనులను పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఐదున్నర మీటర్ల వెడల్పుతో 5కి.మీలు బిటి రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. కుడి,ఎడమ వైపు ఒకటిన్నర మీటరు గ్రావెల్‌తో బరాలు వేస్తామన్నారు. అలాగే శిరుగుప్ప, బళ్లారి,కంప్లి వెళ్లేందుకు ఇది ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. కావున రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. గత కొన్నేళ్లుగా హొళగుంద-మార్లమడికి రహదారిపై ప్రయాణం చేయాలంటే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారని ఈ రోడ్డు నిర్మాణంతో ప్రయాణికులు ఇబ్బందులు తీరనున్నాయని తెలిపారు. ఆలూరు వైసిపి ఎమ్మెల్యే ్య అభ్యర్థి బూసినే విరుపాక్షి బిఎస్‌ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీతో మాట్లాడి పనులు వేగవంతంగా జరిగేలా చూసినందుకు వారు విరుపాక్షికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రోడ్డు వేస్తున్నందుకు మండల ప్రజలు విరుపాక్షికి ధన్యవాదాలు తెలియజేశారు.

## వేరుశనగ విత్తనాల కోసం రిజిస్ట్రేషన్ చేసుకోండి




**దేవనకొండ,మే 18,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి వేరుశనగ విత్తనాల కోసం రైతులు ఈ నెల 20వ తేదీ నుండి ఆర్‌బికె కేంద్రాలకు వెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని వ్యవసాయాధికారి సురేష్‌బాబు శనివారం ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ వేరుశనగ ఒక క్వింటం పూర్తి ధర రూ.9500లకు గాను 40శాతం సబ్సీడీ కింద క్వింటం రూ.5700లు చెల్లించాలని తెలియజేశారు. కావున రైతులు ఆర్‌బికె నందు ఆధార్,బ్యాంకు పాస్ బుక్,ఫోన్ నంబర్ తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

## బాలనాగిరెడ్డి విజయం తథ్యం..



**పెద్దకడుబూరు,మే 18,ప్రభాతవార్త :** త్వరలో జరిగే ఎన్నికల ఓట్ల లెక్కింపులో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి భారీ మెజార్టీతో నాల్గవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించడం తథ్యమని పీకలబెట్ట వైసిపి నాయకులు మూకారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మే 13న జరిగిన ఎన్నికల్లో ఎమ్మెల్యే బాలనాగిరెడ్డికి బిసి,ఎస్‌సి,ఎస్‌టి,మైనార్టీ వర్గాలందరు అండగా నిలిచారని అందువలనే ఎమ్మెల్యేకు మరోసారి భారీ విజయం దక్కుతుందన్నారు. గత ఐదేళ్ల కాలంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే వైసిపికి రెండోసారి అధికారం కట్టబెడుతుం దన్నారు. జగన్ పథకాలు తీసుకున్న ప్రతిఒక్కరు వైసిపికి ఓటు వేసి రుణం తీర్చుకున్నారన్నారు. టిడిపి నాయకులు ఎమ్మెల్యేపై ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా మండల ప్రజలు నమ్మలేదని టిడిపి నాయకులకు ఓటమి తప్పదన్నారు. పెద్దకడుబూరు మండలం నుండి ఎమ్మెల్యేకు పదివేల మెజార్టీ వస్తుందని నియోజకవర్గం మొత్తం మీద 40వేల మెజార్టీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వీరేష్,వైసిపి నాయకులు మూలింటి ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవిమాత జయంతి వేడుకలు



**బేతంచెర్ల,మే18,ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నందు వాసవిమాత జయంతి వేడుకలను శనివారం వాసవిక్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది. మండలంలోని ఆర్యవైశ్యులు అమ్మవారిని దర్శించుకుని పలు రూపాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆర్యవైశ్య ప్రముఖులు కందగడ్డల మోహన్‌రావు, జనార్ధన్, వెంకటసుబ్బయ్య శెట్టి, గుండా గోపాల్‌లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడు సోమశేఖర్‌కు డాక్టరేట్

**కర్నూలు విద్య, మే 18, ప్రభాతవార్త:** కర్నూలు బి క్యాంపులో గల ప్రభుత ్వ పురుషుల డిగ్రీ కళాశాలలో వృక్షశాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న సింగిశెట్టి సోమశేఖర్ రాయలసీమ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. ఈమేరకు యూనివర్శిటి రీసర్చ్ డైరెక్టరు ప్రొఫెసర్ విశ్వనాధ్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. రాయలసీమ యూనివర్శిటి వృక్షశాస్త్ర సహాయ అచార్యులు డా.గునేటి శ్రీరంగనాయకులు పర్యవేక్షణలో హంద్రీనదిలో మురుగునీటితో సాగుచేయబడుతున్న పాలకూర, తోటకూరలలో అధిక మోతాదులో చేరుతున్న భారలోహాలు వాటి పర్యవసానం అనే అంశంపై చేసిన పరిశోధనకు పిహెచ్‌డి అవార్డు ప్రధానం చేశారు. డాక్టరేట్ అందుకున్న సోమశేఖర్ తన గైడ్ రాయలసీమ యూనివర్శిటి అసిస్టె ంట్ ప్రొఫెసర్ డా.జి.రంగనాయకులు మరియు వైస్ చాన్సులర్ ప్రొఫెసర్ పి సుధీర్ ప్రేమ్ కుమార్, రీసర్చ్ డైరెక్టరు ప్రొఫెసర్ విశ్వనాధ్‌రెడ్డి, యూనివర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కృష్ణారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టరేట్ అందుకున్న సోమశేఖర్‌ను కర్నూలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఇందిరా శాంతి, సహచర అధ్యాపకులు అభినందించారు.

## అదృశ్యం కేసు నమోదు

### - విచారణ చేస్తున్న పోలీసులు



**మంత్రాలయం,మే 18,ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పట్టణానికి చెందిన బంటకుంట గణేష్ అనేవ్యక్తి అదృశ్యమైనట్లు మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ శనివారం విలేకరులకు తెలిపారు.మంత్రాలయంకు చెందిన భీమయ్య కుమారుడు గణేష్ గత కొద్దిరోజులుగా కనబడడంలేదని కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.నిందితునికోసం గాలిస్తున్నట్లు తెలియజేశారు.ఈవ్యక్తి వయసు సుమారు 28 నం.లు ఉంటాయన్నారు.ఈవ్యక్తి ఎవరికైనా కనిపిస్తే 9121101152 నంబర్‌కు ఫోన్ చేయాలన్నారు.త్వరలోనే ఈ వ్య క్తి ఆచూకీ కనిపెట్టి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు




**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)శనివారంనాడు స్వరమాధురి ఇనిస్టూట్ ఆప్ క్లాసికల్ మ్యూజిక్ మరియు శ్రీరామ స్కూల్ ఆప్ కర్ణాటక మ్యూజిక్,నంద్యాల వారిచే భక్తి సంగీత కార్యక్రమం ఏర్పాటు చేయబడింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం నుండి ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలోమహాగణపతిం,ఎందుకయ్యా సాంబశివా,శ్రీగిరిరాజకుమారి,హిమగిరితనయా,శివానందలహరి,కైలాసవాసా తదితర గీతాలను సి.హెచ్.అహల్యా,పి.ఇందు,బి.సౌమ్య,ఎన్.శ్రీలత,కె.శ్రియ తదితరులు అలాపించారు.ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజు సంప్రదాయ నృత్యం,వాయిద్య సంగీతం,భక్తి రంజిని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాదన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## నిత్యన్నదాన వితరణకు లక్ష రూపాలయలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే18,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు బెంగుళూరు వాస్తవ్యులు పి.వి.రవీంద్ర కుటుంబ సభ్యులు నాగా వెంకటేశ్వరరావు అనుదాత రూ.1,00,001/-ల విరాళమును ఏఈఓ ఎం.ఫణిధర ప్రసాదుకు అందజేసారు.ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

## అధికారం చేపట్టేది మా ప్రభుత్వమే

### - మొదటగా అభివృద్ధిపై దృష్టి సారిస్తాం
### - అన్నదాతలకు నష్టపరిహారం నిధులు చెల్లింపు
### - ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి స్పష్టీకరణ

**మంత్రాలయం,మే 18,ప్రభాతవార్త:** ఈనెల 13వ తారీఖున జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గెలిచేది మా ప్రభుత్వమే అని,మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి సిఎంగాప్రమాణ స్వీకారం చేస్తారని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని రాంపురం గ్రామంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారం చేపట్టిన వెంటనే మొదటగా అభివృద్ధిపై దృష్టి సారిస్తామన్నారు.రైతులకు ఇచ్చిన హామీ మేరకు పంట నష్టపరిహార నిధులను రైతుల ఖాతాల్లో చేయడం జరిగిందన్నారు.టిడిపి పార్టీ ఎన్నికుట్రలు చేసినా రాష్ట్రప్రజలు వైసిపి పార్టీవైపే ఉన్నారన్నారు.రాష్ట్రంలోని వైసిపి నాయకులు,కార్యకర్తలు సమన్వయం పాటించాలన్నారు.ఎవరూ కూడా దాడులకు పాల్పడవద్దని పిలుపునిచ్చారు.మంత్రాలయం మండలంలోని సుమారు 11,755 మంది రైతులకు రూ.14.44 కోట్లు,పెద్దకడబూరు మండలంలో 15,674 మంది రైతులకు రూ.16.34 కోట్లు,కోసిగి మండలంలో 12,230 మంది రైతులకు రూ.15.84 కోట్లు,కౌతాళం మండలంలో 17,882 మంది రైతులకు రూ.27.45 కోట్లు మొత్తం 57,541 మంది రైతులకు రూ.74.08 కోట్లు నిధులు రైతుల ఖాతాల్లో జమ చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి పంటల భీమా రూ.16.34లక్షలు



**పెద్దకడుబూరు రూరల్,మే 18,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండలానికి పంటల భీమా నష్ట పరిహారం కింద రూ.16,34,16,218లు పరిహారం వచ్చిందని మండల వ్యవసాయాధికారి వరప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటకు 8,083రైతులు దరఖాస్తు చేసుకోగా 5785.72ఎకరాలకు గాను రూ.9,83,57,240లు,మిరప పంటకు 5619మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 3141.284ఎకరాలకు గాను రూ.5,34,01,828లు,వేరుశనగ పంటకు 761మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 426.63ఎకరాలకు గాను రూ.72,52,710లు,ఆముదం పంటకు 388మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 230.16ఎకరాలకు గాను రూ.19,56,360లు,కంది(రెడ్ గ్రామ్) పంటకు 509మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 97.24ఎకరాలకు గాను రూ.9,72,400లు,ఉల్లి 85మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 36.49ఎకరాలకు గాను రూ.6,20,330లు,సజ్జ 112 రైతులు దరఖాస్తు చేసుకోగా 41.06ఎకరాలకు గాను రూ.34,9,010లు,కొర్ర 48రైతులు దరఖాస్తు చేసుకోగా 21.42ఎకరాలకు గాను రూ.1,82,070లు,మొక్కజొన్న పంటకు 17రైతులు దరఖాస్తు చేసుకోగా 11.41ఎకరాలకు గాను రూ.1,42,625లు,వరి పంటకు 19మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 5.6ఎకరాలకు గాను రూ.95,200లు,జొన్న పంటకు 23రైతులు దరఖాస్తు చేసుకోగా 5.48ఎకరాలకు గాను రూ.46,580లు,టమోటా పంటకు 8మంది రైతులు దరఖాస్తు చేసుకోగా 2.26ఎకరాలకు గాను రూ.38,420లు,నువ్వుల పంటకు ఇద్దరు రైతులు దరఖాస్తు చేసుకోగా 0.17ఎకరాలకు గాను రూ.1,445లు విడుదలయ్యాయని తెలిపారు. పంటల భీమా దరఖాస్తు చేసుకున్న ప్రతి రైతుకు అమౌంట్ కచ్చితంగా పడుతుందని అలాగే బ్యాంక్ అకౌంట్,ఆధార్ లింక్,ఈకెవైసి చేసుకోవాలని ఏదైన సమస్య ఉంటే ఆయా గ్రామాల్లో ఆర్‌బికె కేంద్రాల్లో ఉన్న అధికారులను సంప్రదించాలన్నారు.

ఘనమైన ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జిగారి కోర్టు ఉత్తర్వు మేరకు
O.S.No. 69/2023
బి. జగదీష్... V/S వాది/అర్జీదారు
సి. రమేష్‌బాబు... ప్రతివాది/
TO. C. రమేష్‌బాబు, S/o. C. రామప్ప, వెంకటరమణ కాలనీ, R/o. 401,V.C. Appartment, కర్నూలు.
ఇందు మూలముగా ప్రతివాదికి తెలియజేయుట ఏమనగా, బి. జగదీష్ అనువ్యక్తి మీపైన బాకీ వసూలుకై పై కోర్టులో దావాదాఖలు చేసియున్నాడు. మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినా, తీసుకోనందున, కోర్టు వారి ఆదేశాను సారముగా మీకు తెల్పునది ఏమనగా పైన చెప్పబడిన కేసు, పైన కనబరచిన/చెప్పబడిన కోర్టు వారి ముందు తేదీ: 20.06.2024 నాడు ఉదయం 10.30 గంటలకు వాయిదా ఉన్నది. కావున మీరు గాని, మీ తరుపున న్యాయవాది గాని హాజరు కాగలరు. లేనిచో మీ పరోక్షము నందు పై కేసు తీర్మానించబడును.
కోర్టు వారి ఆదేశాల మేరకు
వి. భాస్కర్, వి. ఉషారాణి
వాదిపరం న్యాయవాదులు
సెల్: 9966979939, కర్నూలు.

## హమ్మయ్య.. హంతకులు దొరికారు..

- గోవా పోలీసులకు హంతకులను పట్టిచ్చిన కోసిగి పోలీసులు..
- నిందితులను గోవాకు తీసుకెళ్లిన పోలీసులు..



**కోసిగి, మే 18, ప్రభాతవార్త :** హమ్మయ్య.. గోవా హంతకులు ఎట్టికేలకు దొరికారు.. దీంతో గత కొంతకాలంగా హంతకుల కోసం చేస్తున్న గాలింపు చర్యలకు ముగింపు పలికారు..గోవాలో ఓ మహిళను హత్య చేసి వారింట్లోనే దొంగతనానికి పాల్పడి పరారై కోసిగిలో తలదాల్చుకున్న గోవా హంతకులను వలవేసి కోసిగి పోలీసులు పట్టుకుని శుక్రవారం అర్థరాత్రి గోవా పోలీసులకు అప్పగించారు..గత కొంత కాలం క్రితం జల్సాల కోసం గోవాకు వెళ్లిన కోసిగి ప్రాంత యువకులు అక్కడనే దొంగతనాలకు పాల్పడి అడ్డం వచ్చిన మహిళను హత్య చేసి పరారైనట్లు గోవా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైనట్లు గోవా పోలీసులు తెలిపారు.. దీంతో పరారైన హంతకులను పట్టుకునేందుకు ఆధునీకరణ టెక్నాలాజీతో వారి ఆచూకిని కనుగొని కోసిగి వచ్చారు..కాగా గోవా పోలీసులు హంతకుల కోసం గాలింపు చర్యలు చేపట్టిన విషయం తెలుకుని నిందితులు అజ్ఞాతంలోకి వెళ్లారు.. అయితే పలుమార్లు గోవా పోలీసులు కోసిగికి రావడం జరిగింది.. ఈ నేపథ్యంలో కోసిగి పోలీసుల సహాయాన్ని కోరారు.. దీంతో కోసిగి పోలీసులు గోవా హంతకుల కోసం వలవేసి శుక్రవారం రాత్రి పొద్దుపోయాక వారిని పట్టుకున్నారు..వెంటనే స్టేషన్‌కు తరలించి పోలీసు అధికారుల సమక్షంలో నిందితులను గోవా పోలీసులకు అప్పగించారు..గోవాలో హత్య చేసి తప్పించుకుని తిరుగుతున్న నిందితులను పట్టుకునే విషయంలో కోసిగి పోలీసులు చూపిన చొరవకు గోవా పోలీసు అధికారులు అభినందనలు తెలినట్లు సమాచారం..ఏది ఏమైనప్పటికి గోవా హంతకులను పట్టుకుని పోలీసులు గోవాకు తీసుకెళ్లారు...

## అతిసారా బాదితులను పరామర్శించిన బిసి



**నంద్యాల, మే 18,ప్రభాతవార్త్రప్రతినిధి :** జిల్లాలోని రామతీర్థము గ్రామంలో అతిసారా వ్యాది సోకి జనము మంచ పట్టి అసుపత్రిలో చికిత్స పొందుతున్న రామతీర్థము గ్రామా బాదితులను బిసి శనివారము మద్యహ్నము పరామర్శించారు. బనగానపల్లె మండలంలోని రామతీర్థము గ్రామంలో అతిసారా వ్యాది సోకడముతో గ్రామంలో ప్రతి ఇంటికి ఒకరు లేక ఇద్దరు మంచము పట్టారు. అయితే ఇక్కడ డియంహెచ్‌ఓ నేతృత్వంలో వైద్యశిబిరము ఏర్పాటు చేసిన కంట్రోలు కాలేదు.దీనితో చాలా మంది నంద్యాల ప్రభుత్వం అసుపత్రిలో చేరారు. అయితే శుక్రవారము గ్రామంలో ఓ మహిళకు వ్యాది తీవ్రత అదికము కావమడుతో శుక్రవారము మృతి చెందినది. విషయం తెలియడము మాజీ యంయల్‌ఎ బిసి జనార్దనరెడ్డి శనివారము మద్యహ్నము నంద్యాల ప్రభుత్వం అసుపత్రికి చేరుకుని బాదితులను పరామర్శించారు. అనంతరము అక్కడున్న అసుపత్రి సూపడెంట్‌తో మాట్లాడారు. ఇక్కడున్న వారికి మెరుగైన వైద్యము అందించాలని చెప్పారు.


## మద్దిలేటిస్వామి తాళ్ళల్లో భారీ వర్షం

- దద్దనాల చెరువుకు 4 అడుగుల నీరు ఔ
- లోతట్టు ప్రాంతాల్లో పెరిగిన భూగర్భ జలాలు



**బనగానపల్లె,మే18,ప్రభాతవార్త:** అల్పపీడణం కారణంగా రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలకు బనగానపల్లె మండలంలోని పశ్చిమ ప్రాంతంలోని ఎర్రమల్ల కొండల్లో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసి అత్యధిక వర్షపాతం నమోదైంది. ఈ కారణంగా దద్దనాల ప్రాజెక్టు ఎగువన ఉన్న వాగులు, వంకలు పొంగిపోర్లాయి. ప్రధానంగా మద్దిలేటిస్వామి క్షేత్రం పరిధిలో కురిసిన వర్షాలకు ఎగువ నుంచి వచ్చిన నీటి ప్రవాహంతో బనగానపల్లె మండలంలో వర్షాభావం కారణంగా అడుగంటిన దద్దనాల ప్రాజెక్టుకు 4అడుగుల నీరు చేరింది. దీంతో ఈ ప్రాంత ప్రజలు, రైతాంగం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటిమట్టం కారణంగా జుర్రేరువాగు దిగువన భూగర్భ జలాలు పెరిగి బోర్లకు నీరు వచ్చి తాగునీటి సమస్య తీరుతుంది రైతులు, ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## యాగంటి ఉమామహేశ్వరస్వామి క్షేత్రానికి భక్తుల తాకిడి



**బనగానపల్లె,మే18,ప్రభాతవార్త:** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి క్షేత్రానికి శనివారం భక్తులు పోటెత్తారు. రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ముగియడం, బనగానపల్లెలో శ్రీ వీరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 331వ ఆరాధనోత్సవాలు జరుగుతుండడం, ఉద్యోగులకు వారంతపు సెలవులు కావడంతో రెండు రోజులుగా మండలంలోని బ్రహ్మంగారు కాలజ్ఞానం రచించిన కాలజ్ఞాన గుహలు ఉన్న రవ్వలకొండ క్షేత్రానికి, బ్రహ్మంగారి మఠం, గరిమిరెడ్డి అచ్చమాంబ, యాగంటి క్షేత్రాలకు సుదూర ప్రాంతాల భక్తుల తాకిడి ఎక్కువైంది. యాగంటి క్షేత్రానికి ఉదయం నుంచే భక్తులు తరలివచ్చి క్యూలైన్ ద్వారా స్వయంభుగా విగ్రహారూపంలో వెలసిన శ్రీ ఉమామహేశ్వరుల స్వామివారిని దర్శించుకున్నారు. అదే విధంగా సహజ సిద్దంగా ఏర్పడిన శంకరగవి, వెంకటేశ్వరస్వామిగవి, చిట్టెపు గవులను చూసేందుకు దూర ప్రాంతాల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో గవుల వద్ద భక్తుల తాకిడి ఎక్కువైంది. అయితే క్షేత్రంలోని చిన్న కోనేరు నీటి ప్రవాహానికి సంబంధించిన కాలువ మరమ్మతుల కారణంగా కోనేరులో నీరులేక పుణ్యస్నానాలు ఆచరించే అవకాశాలులేక భక్తులు ఇబ్బందులకు గురయ్యారని భక్తులు వెల్లడిస్తున్నారు. అలాగే స్థానికంగా సంబంధించిన అధికారులులేకపోవడంతోనే సరైన సదుపాయాలు కల్పించలేకపోతున్నారని భక్తులు చెబుతున్నారు.



# మద్యాహ్నానికి మూతపడుతున్న ప్రభుత్వ పశువైద్యశాల

:- వైద్యం అందక రోగాల బారిన పడుతున్న పశువులు

:- ఇబ్బందుల్లో రైతులు

:- ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం



**పత్తికొండ,మే 18,ప్రభాతవార్త :** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో మద్యాహ్న సమయానికే ప్రభుత్వ పశువైద్యశాల మూతపడుతుండడం గమనార్హం. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4గంటల సమయం వరకు విధులు నిర్వర్తించాల్సిన డాక్టర్లు,సిబ్బంది సమయపాలన పాటించకుండ ఇష్టారాజ్యంగా విధులు నిర్వర్తిస్తున్నారని ఆ గ్రామస్తులు తెలిపారు. ప్రతిరోజు మద్యాహ్నం ఒంటి గంట సమయానికే పశువైద్యశాలకు సిబ్బంది తాళాలు వేసుకుని వెళ్తుండడంతో అత్యవసర పరిస్థితుల్లో పశువులకు,మూగజీవాలకు వైద్యం అందక ఇబ్బందులకు గురవుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమయానికి సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పట్టణాలకు వెళ్లి పశువుల మందుల షాపులలో టీకాలు కొనుగోలు చేసుకుని రోగాల బారిన పడ్డ పశువులకు మందులు వేసుకుంటున్నామని గ్రామస్తులు వాపోయారు. పశువులకు సమయానికి వైద్యం అందక రోగాల బారిన పడుతున్నాయని పట్టించుకునే వారే కరువయ్యారన్నారు. ప్రభుత్వం పశు సంరక్షణ కోసం గ్రామాల్లో పశువైద్యశాలలు ఏర్పాటు చేసి పశువైద్యం నిమిత్తం రూ.లక్షలు వెచ్చించి ఖర్చు చేస్తుంటే సిబ్బంది ఏ మాత్రం పట్టించుకోకుండ అధికార దుర్వినియోగం చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన ఉన్నతాధికారుల లోపం కారణంగా సిబ్బంది సమయపాలన పాటించడం లేదన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తున్న డాక్టర్,అటెండర్‌పై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేసి తగుచర్యలు తీసుకోవాలని గ్రామస్తులు,రైతులు కోరారు. మద్యాహ్నానికి వైద్యశాలకు తాళం వేశారని ప్రభాతవార్త చరవాణి ద్వారా అడుగగా మద్యాహ్నం భోజనానికి వచ్చానని అటెండర్ మద్యాహ్నానికే వెళ్లిపోతుంటాడని డాక్టరే నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు.

# కన్నుల పండుగగా వాసవీ మాత జయంతి వేడుకలు

- వాసవీమాతకు విశేషమైన పూజలు, పంచామృతాభిషేకం
- జయంతి వేడుకల్లో పెద్ద ఎత్తున ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు






**గడివేముల, మే18, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన గడివేములలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో క్రోధి నామ సంవత్సరం వైశాఖ శుద్ధ దశమి శనివారంనాడు ఆర్యవైశ్యుల కుల దైవం, లోకమాత శ్రీమత్ వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్య సోదర, సోదరీమణులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకున్నారు. ఆలయ అర్చకులు వసంతలక్ష్మి ఉదయం అమ్మవారి మూలవిరాట్‌కు అభిషేకం, పట్టువస్త్రాలు, నగలతో ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వాసవీ మాతకు పంచామృతాభిషేకం, హోమం కార్యక్రమాలు నిర్వహించి మహా మంగళహారతి ఇచ్చారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బి.మధుసూదనగుప్తా, ఉపాధ్యక్షులు ఆర్.సతీష్‌కుమార్, ఎన్.మల్లికార్జున, కార్యదర్శి సి.వి.రమణయ్య, కోశాధికారి ఎన్.వెంకటేశ్వర్లు, ఉప కార్యదర్శి సురేష్‌కుమార్, సలహాదారులు బుజ్జయ్య (చాటకొండ రమణయ్య), ఈపూరి పద్మనాభయ్య, శ్రీనివాసులు, కార్యవర్గ సభ్యులు, ఆర్యవైశ్య సోదరసోదరీమణులు, యువతీ, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌లపై నిరంతర నిఘా ఉంచండి

-జిల్లా కలెక్టరు జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన



**కర్నూలు న్యూసిటి, మే 18, ప్రభాతవార్త:** ఈవిఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లపై నిరంతర నిఘా ఉంచడంతో పాటు కౌంటింగ్ ప్రక్రియకు అవసరమైన భద్రతాపరమైన ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు/ జిల్లా ఎన్నికల అధికారి డా.జి సృజన పేర్కొన్నారు. శనివారం స్థానిక రాయలసీమ యూనివర్శిటిలో కంట్రోల్‌రూంలో స్ట్రాంగ్‌రూంల లైవ్ ఫీడ్‌ను పరిశీలించిన అనంతరం ఈవిఎం స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ ఏర్పాట్లు మీడియా సెంటర్ ఏర్పాటును జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు/ జిల్లా ఎన్నికల అధికారి ముందుగా ఇంజనీరింగ్ బ్లాక్ లైబ్రరి విభాగం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను పరిశీలించి సంబంధిత రిజిష్టర్‌లలో సంతకాలు చేశారు. లైబ్రరి బాక్స్‌లోని పత్తికొండ, మంత్రాలయం నియోజకవర్గానికి సంబంధించి ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను పరిశీలించి స్ట్రాంగ్ రూం నుంచి కౌంటింగ్ కోసం బయటకు తెచ్చే ఈవిఎంలను భద్రతా నిమిత్తం ప్రత్యేక గ్యాంగ్‌వే తరహాలో బారికేడింగ్ ఏర్పాటు చేయించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సంబంధిత నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. అనంతరం రాయలసీమ యూనివర్శిటిలోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగంలో (ఇండోర్ స్టేడియం)మీడియా ప్రతినిధుల కోసం కౌంటింగ్ రోజున ఏర్పాటు చేయాల్సిన మీడియా సెంటర్‌ను జిల్లా కలెక్టరు, జిల్లా ఎస్పీ పరిశీలించారు. మీడియా సెంటర్‌లో టివిలు, కంప్యూటర్, ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయించాలని కలెక్టరు సమాచార శాఖ అధికారిని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జి కృష్ణకాంత్, పత్తికొండ రిటర్నింగ్ అధికారి రామలక్ష్మీ, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళీ పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పైరయ్య ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



**పెద్దకడుబూరు,మే 18,ప్రభాతవార్త :** మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో వెలసిన శ్రీ పైరయ్య ఆంజనేయస్వామికి గ్రామపెద్దల ఆద్వర్యంలో గ్రామస్తులు శనివారం ప్రత్యేక పూజలు చేశారు. తమ గ్రామంలో వర్షం సమృద్ధిగా కురవాలని తద్వారా పంటలు బాగా పండాలని మొక్కులు తీర్చుకున్నారు. గత ఏడాదిలో వర్షాలు సరిగా రాక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని అలాకాకుండ ఈ ఏడాది రుతుపవనాలు రాకముందే ముందస్తు వర్షాలు కురిసినందున ఈ ఖరీఫ్ సీజన్ అంతా కూడా ఇలాగే వర్షాలు కురిసి వరుణ దేవుడు రైతులను ఆదుకోవాలని స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నట్లు గ్రామపెద్దలు విలేకర్లకు తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కూడా వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ఆనందంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు బుడ్డా శ్రీరాములు,లంకారెడ్డి, బుడ్డా మన్మథుడు,నర్సి రెడ్డి,ఈరన్న,బాలయ్య,బుడ్డా కృష్ణ,కృష్ణారెడ్డి,హుసేనప్ప,హనుమయ్య, అశోక్,వీరారెడ్డి, హనుమంతరెడ్డి, చంద్రయ్య,ఆంజనేయ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్ అడ్మిట్ కార్డులు విడుదల

–ఈనెల 26న దేశవ్యాప్తంగా రాత పరీక్ష



**నంద్యాల విద్య, మే 18, ప్రభాతవార్త:** దేశంలోనే ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ప్రవేశానికి నిర్వహించే జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామేనేషన్ (జేఈఈ)అడ్వాన్స్‌డ్ రాత పరీక్ష ఈనెల 26న జరగనుందని అధికారులు పేర్కొన్నారు. జేఈఈ మెయిన్‌లో కటాఫ్ మార్కులు సాధించిన 2.50 లక్షల మంది అభ్యర్థులు అడ్వాన్స్‌డ్ పరీక్ష రాసేందుకు అర్హత సాధించారు. వారిలో 1.91 లక్షల మంది జేఈఈ పరీక్షకు ధరఖాస్తు చేసుకున్నారు. ఈనెల 26వ తేది వరకు అడ్మిట్ కార్డులు ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం ఉందని పేర్కొన్నారు. 26న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్-1 పరీక్ష, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు పేపర్-2 రాతపరీక్షలు నిర్వహిస్తారు. అడ్వాన్స్‌డ్ రాతపరీక్షలు రాసిన అభ్యర్థుల రెస్పాన్స్ సీట్లను ఈనెల 31 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని పేర్కొన్నారు. ప్రాథమిక కీని వచ్చే నెల 2, ఫలితాలు జూన్ 9న విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. ఐఐటి సీట్ల ప్రవేశాల ప్రక్రియ జూన్ 10 నుంచి ప్రారంభం అవుతుందని అధికారులు పేర్కొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**నందికొట్కూరు,మే 18,ప్రభాతవార్త:** విత్తన డీలర్లు నకిలీ విత్తనాలు మరియు సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్ లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తప్పవని మండల వ్యవసాయశాఖ అధికారి తెలిపారు. శనివారం పట్టణంలోని పలు దుకాణలను తనిఖీ చేసి స్టాక్ రిజిష్టర్లను, ఇన్వాయిస్‌లను,బిలక్ష్ బుక్స్ సోర్స్ ఆఫ్ సర్టిఫికెట్లను పరిశిలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రైతులకు ఇబ్బందులు కలిగించే విత్తనాలు అమ్మకూడదని ప్రభుత్వ నిభంధనల మేరకు అమ్మకాలు చేయాలని, లేని పక్షంలో విత్తన చట్టం ప్రకారం కేసులు నమోదు చేయబడుతాయాని ఏఓ తెలిపారు.

## పల్లెలో ఘనంగా శ్రీ వాసవిమాత జయంతి వేడుకలు



**బనగానపల్లె,మే18,ప్రభాతవార్త:** ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవిమాత జయంతి వేడుకలను శనివారం బనగానపల్లె పట్టణంలోని కొండపేట అమ్మవారిశాలలో, మంగళవారంపేట అమ్మవారిశాలలో అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణ ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో అధ్యక్షులు గాధంశెట్టి వేణుగోపాల్, శ్రీరామ సుబ్రహ్మణ్యం(ఎస్ఎస్ఎం), బండారు లలిత నేతృత్వంలో ఉదయం స్థానిక ఆర్యవైశ్య భవన్ నుంచి మహిళలు 108 కలశలతో, మేళతాళాలతో బయలుదేరి కొండపేటలోని పెద్ద అమ్మవారిశాలకు చేరుకుని అమ్మవారి మూలవిగ్రహానికి కలశలలోని నీటితో అభిషేకం చేశారు. అనంతరం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పాలతో అభిషేకించారు. మంగళవారంపేట అమ్మవారిశాలలో పాలక మండలి ఆధ్వర్యంలో ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, వడిబియ్యం కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో పట్టణ ఆర్యవైశ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.